News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 01 | సంచిక :326 | ఖమ్మం | శుక్రవారం,జనవరి 5, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# అదనపు ఐపీఎస్ పోస్టులివ్వాండి

## అమిత్ షాను కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- పాలమూరు'కు పెండింగ్ అనుమతులను క్లియర్ చేయండి
- ప్రాధాన్యతల దృష్ట్యా జాతీయ హోదా దక్కేలా చూడండి
- కేంద్ర జలశక్తి మంత్రి షెకావత్‌కు రేవంత్, ఉత్తమ్ వినతి
- సవరించిన ప్రతిపాదనల ప్రకారం మెట్రో రెండో దశ చేపడదాం
- మూసీ రివర్ ఫ్రంట్‌కు సహకరించాలని హర్దీప్ సింగ్‌కు వినతి
- టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళనపై యూపీఎస్సీ చైర్మన్‌తో నేడు రేవంత్ భేటీ



సీకే న్యూస్ హైదరాబాద్ :"తెలంగాణలోని కరువు, ఫ్లోరైడ్ పీడిత జిల్లాలకు సాగు, తాగు నీరు అందిచేందుకు చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అత్యంత కీలకమైనది. దీని ద్వారా హైదరాబాద్ నగరానికీ తాగునీరు సరఫరా చేయాల్సి ఉంది. ఇప్పటికే పలు అనుమతులు లభించాయి. సవివర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)లోని హైడ్రాలజీ, ఇరిగేషన్ ప్లానింగ్, కాస్ట్ ఎస్టిమేట్ అండ్ బీసీ రేషియో, అంతరాష్ట్ర డైరెక్టరేట్ అనుమతులు కేంద్ర జల సంఘం పరిశీలనలో ఉన్నాయి. వాటికి వెంటనే ఆమోదం వచ్చేలా చూడండి" అని సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గురువారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కోరారు. 2021 జూలై 15న కేంద్రం జారీ చేసిన గెజిట్ ప్రకారం

వివరాలు 2లో..

## అద్దె బస్సుల సమ్మె లేదు.. వారంలో సమస్యలు పరిష్కరిస్తం



- సమస్యలు వారంలో పరిష్కరిస్తం
- ఇందుకోసం ఓ కమిటీ వేశాం
- ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వెల్లడి

వివరాలు 2లో..

## వైఎస్సార్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశాం




- కాంగ్రెస్ పార్టీలో చేరిన వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల
- పార్టీ కండువా కప్పిన మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ
- నా తండ్రి కొనసాగిన పార్టీలోకి వచ్చానంటూ షర్మిల భావోద్వేగం
- రాహుల్ ను ప్రధాని చేయాలన్న వైఎస్ కల కోసం శ్రమిస్తానని వెల్లడి

వివరాలు 2లో..

## ఓటమి పాలైనా వారి అహంకారం తగ్గలేదు

ప్రభుత్వం ఏర్పడి 35 రోజులు కాకుండానే అక్కసు..



- 420లు ఎవరో తెలిసే ప్రజలు ఓడించారు
- గడీల పాలన వద్దనే కాంగ్రెసను గెలిపించారు..
- బీఆర్ఎసపై శ్రీధర్‌బాబు, సీతక్క ధ్వజం

సీకే న్యూస్ హైదరాబాద్ : 420 ఎవరో.. డబుల్ 420 ఎవరో ప్రజలకు తెలుసని, అందుకే ఎన్నికల్లో ఓడించారని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు విమర్శించారు. ప్రజలు ఓటమి రుచి చూపించినా బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికీ అదే అహంకార రీతిలో మాట్లాడుతున్నారని చెప్పారు. వచ్చే లోకసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్కసీటు కూడా గెలిచే అవకాశం లేదని, దీంతో పార్టీ కనుమరుగైయ్యే ప్రమాదం ఉందనే, తమపై నీచమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. గాంధీభవన్‌లో మంత్రి సీతక్కతో కలిసి గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మార్పు కావాలని ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన 48 గంటల్లోనే ఇచ్చిన హామీల అమలు మొదలు పెట్టామని చెప్పారు. గత ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని గాలికొదిలేస్తే.. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో వైద్యం ఖర్చును రూ.10 లక్షలకు పెంచి ప్రతి పేద కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చామని తెలిపారు.

వివరాలు 2లో..

## రాహుల్ గాంధీ రెండో విడత యాత్ర పేరు మారింది!

- గతేడాది భారత్ జోడో యాత్ర చేపట్టిన రాహుల్
- పలు రాష్టాల్లో గెలిచిన కాంగ్రెస్
- జనవరి 14 నుంచి మరో యాత్ర

వివరాలు 2లో..



సీకే న్యూస్ హైదరాబాద్ :కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గతేడాది చేపట్టిన 'భారత్ జోడో యాత్ర' పార్టీ వర్గాల్లో కొత్త ఉత్సాహం రేకెత్తించింది. అదే ఊపులో కర్ణాటక, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి అధికారం హస్తగతం చేసుకోవడం కాంగ్రెస్ కు జాతీయ స్థాయిలో ఆత్మవిశ్వాసం అందించింది. ఈ నేపథ్యంలో, రాహుల్ గాంధీ మరోసారి జాతీయ

## వ్యూహమా? రాజకీయమా?..

### వైఎస్ జగన్.. కేసీఆర్ పరామర్శ వెనుక మతలబేంటి?



కేసీఆర్ పరామర్శ వెనుక మతలబేంటి?
షర్మిల కాంగ్రెస్ లో చేరిన రోజే ఎందుకు?
40 నిమిషాల పాటు ఏకాంతంగా ఏం మాట్లాడారు
ఏపీ ఎన్నికల వేళ జగన్ ఎందుకొచ్చినట్టు?
చంద్రశేఖర్ రావు సలహాలు కోరుతున్నారా?
ఏపీలో బీఆర్ఎస్ సహకారం అడగుతున్నారా!

సీకే న్యూస్ హైదరాబాద్ : ఏపీ సీఎం జగన్ ఇవాళ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను పరామర్శించడం హాట్ టాపిక్ గా మారింది. ఆయన సోదరి, వైఎస్సార్టీపీ అధినేత్ర షర్మిల ఇవాళ ఉదయం కాంగ్రెస్ లో చేరారు. తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేశారు. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయాలని తన తండ్రి దివంగత వైఎస్సార్ కలలు కన్నారని, అందుకోసమే తాను కాంగ్రెస్ లో చేరానని చెప్పారు. ఇందుకోసం ఏపీ కాదు అండమాన్ లో బాధ్యతలు ఇచ్చినా పనిచేస్తానని చెప్పడం గమనార్హం. సరిగ్గా ఇదే సమయంలో ఏపీ సీఎం జగన్ బంజారాహిల్స్ నందినగర్ లో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇంటికి వచ్చారు. తుంటి ఎముక మార్పిడి చేయించుకున్న కేసీఆర్ ను పరామర్శించారు. ఈ రెండు పరిణామాలు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారాయి. కేసీఆర్ డిసెంబర్ 8న శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఆ తర్వాత తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితోపాటు అనేక

వివరాలు 2లో..

## కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి లైన్‌క్లియర్

### 4 మార్కులు కలపాలన్న తీర్పు కొట్టివేత

కమిటీ వేసి.. ప్రశ్నలపై నిర్ణయం తీసుకోవాలి
నెలలో నియామకాల ప్రక్రియ పూర్తిచేయాలి
ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు డివిజన్ బెంచ్




సీకే న్యూస్ హైదరాబాద్ :పోలీసు శాఖలో 16 వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియకు అడ్డంకులు తొలగిపోయాయి. తప్పుగా అనువాదం చేసిన నేపథ్యంలో అభ్యర్థులందరికీ నాలుగు మార్కులు కలపాలని.. సమాధాన పత్రాలకు మళ్లీ మూల్యాంకనం

వివరాలు 2లో..

## అవనిగడ్డలో రోడ్డెక్కిన డీఎస్సీ అభ్యర్థులు... ఉద్రిక్తత

మెగా డీఎస్సీ ప్రకటించాలన్న అభ్యర్థులు
లేకపోతే తాడేపల్లి ప్యాలెస్ ముట్టడిస్తామని అల్టిమేటం
అవనిగడ్డ బస్టాండ్ సెంటర్ లో మానవహారం
సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు
డీఎస్సీ అభ్యర్థులను తరలించేందుకు ప్రయత్నించిన పోలీసులు

వివరాలు 2లో..




సీకే న్యూస్ హైదరాబాద్ :మెగా డీఎస్సీ ప్రకటించా లంటూ కృష్ణా జిల్లా అవనిగడ్డలో వందలాది మంది అభ్యర్థులు రోడ్లపైకి వచ్చారు. బస్టాండ్ సెంటర్ లో మానవహారంగా ఏర్పడి సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదా లు చేశారు. వెంటనే డీఎస్సీ ప్రకటించకపోతే తాడేపల్లి ప్యాలెస్ ను ముట్టడిస్తామని అభ్యర్థులు స్పష్టం చేశారు. నిరుద్యోగులకు న్యాయం జరిగేంతవరకు పోరాటం ఆపేది లేదని అన్నారు. ఈ ముఖ్యమంత్రి విపక్షంలో ఉన్నప్పుడు

# అదనపు ఐపీఎస్ పోస్టులివ్వాండి

- మొదటి పేజి తరువాయి

2022 సెప్టెంబరు 13న కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ)కు డీపీఆర్‌ను సమర్పించామని నివేదించారు. ప్రాజెక్టు నిర్మాణ అంచనా వ్యయం రూ.55086 కోట్లు అని పేర్కొన్నారు. దేశంలో ఏ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలన్నా సాంకేతిక సలహా కమిటీ (టీఏసీ) అనుమతి తప్పనిసరని వివరించారు. ఈ ప్రతిష్ఠాత్మక ఎత్తిపోతలకు మైనర్ ఇరిగేషన్‌లో మిగిలిన 45 టీఎంసీలతో పాటు కృష్ణా డెల్టాకు పోలవరం ద్వారా తరలించే 80 టీఎంసీల్లో సాగర్ ఎగువ రాష్ట్రాలు వాడుకోవడానికి ఇచ్చిన వెసులుబాటుతో 45 టీఎంసీల (మొత్తం 90 టీఎంసీలు) నికర జలాలు దక్కాయని గుర్తు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో 12.30 లక్షల ఎకరాలకు సాగు నీరు, 1,226 గ్రామాలతో పాటు హైదరాబాద్‌కు తాగు నీరు సరఫరా చేయాల్సి ఉందని.. ఈ ప్రాధాన్యతల దృష్ట్యా కేంద్ర జల సంఘంలోని ఆయా డైరెక్టరేట్లతో పాటు టీఏసీ అనుమతి వచ్చేలా చూసి జాతీయ హోదా కల్పించాలని విన్నవించారు. కాగా, పాలమూరు ఎత్తిపోతలకు అదనపు నిధుల కేటాయింపుపై షెకావత్ సానుకూలంగా స్పందించారని మంత్రి ఉత్తమ్ తెలిపారు. సీఎం రేవంత్ సమక్షంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2014 నుంచి ఏ ప్రాజెక్టుకూ జాతీయ హోదా ఇవ్వలేదని కేంద్ర మంత్రి గుర్తు చేశారని చెప్పారు. అయితే, ఇతర పథకాల కింద 60 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ భేటీలో కాళేశ్వరం గురించిన ప్రస్తావన రాలేదని ఉత్తమ్ మీడియాకు చెప్పారు.

**సీఎం అయ్యాక తొలిసారి షా వద్దకు రేవంత్**

తెలంగాణకుఅదనంగా ఐపీఎస్‌లను కేటాయించాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాను సీఎం రేవంత్ కోరారు. రాష్ట్ర విభజన సమయంలో 76 మంది ఐపీఎసలను మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. జిల్లాల విభజన రీత్యా, వివిధ శాఖల పర్యవేక్షణకు 29 మంది అదనపు ఐపీఎసలను ఇవ్వాలని షాను కోరారు. కాగా, కొత్త బ్యాచ్ నుంచి ఈ మేరకు కేటాయిస్తామని షా హామీ ఇచ్చారు. నార్త్ బ్లాక్‌లోని షా కార్యాలయానికి వెళ్లిన రేవంత్.. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి ఆయనతో సమావేశమయ్యారు. పునర్విభజన చట్టం తొమ్మిదో షెడ్యూల్‌లో పేర్కొన్న సంస్థల విభజనను పూర్తి చేయాలని, పదో షెడ్యూల్ పరిధిలోని సంస్థల వివాదాన్ని పరిష్కరించాలని, ఢిల్లీలోని ఉమ్మడి ఏపీ భవన్ విభజనను సాఫీగా పూర్తి చేయాలని, చట్టంలో పేర్కొనకుండా ఉన్న సంస్థలను ఏపీ క్లెయిమ్ చేసుకుంటుండడంపై దృష్టిసారించాలని విజ్ఞప్తి చేశారు. యాంటీ నార్కోటిక్స్ బ్యూరో బలోపేతానికి రూ.88 కోట్లు, సైబర్ సెక్యూరిటీ బ్యూరో బలోపేతానికి రూ.90 కోట్లు అదనంగా కేటాయించాలని కోరారు. రాజ్‌భవన్, హైకోర్టు, లోకాయుక్త, ఎస్‌హెచ్‌ఆర్సీ భవనాలను వినియోగించుకున్నందున రూ.408 కోట్లు ఏపీ నుంచి ఇప్పించాలని రేవంత్ కోరారు. కాగా, సీఎం తొలుత ఏఐసీసీ కార్యాలయంలో పార్టీ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం కేంద్ర మంత్రులను కలిశారు.

**సవరించిన మెట్రో ప్రతిపాదనలు ఆమోదించండి**

తాము సవరించిన హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రతిపాదనలను ఆమోదించాలని కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ మంత్రి హర్దీపసింగ్ పురీని సీఎం రేవంత్ కోరారు. సంయుక్తంగా చేపట్టే విషయాన్ని పరిగణించాలని విన్నవించారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేయాలని నిర్ణయించామని.. కేంద్రం సహకారం అవసరమని వివరించారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించామని.. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద వాటిని ఇచ్చేందుకు అనుమతివ్వాలన్నారు. గృహ నిర్మాణానికి పెండింగ్‌లో ఉన్న నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కాగా, కేసీఆర్ పాలనలో టీఎసపీఎస్సీ పూర్తిగా విఫలమైందని, పేపర్ లీకులతో భ్రష్టుపట్టిందని ఉత్తమ్ మండిపడ్డారు. పటిష్ఠంగా తీర్చిదిద్దేందుకు శుక్రవారం యూపీఎససీ చైర్మన్‌తో సీఎంతో కలిసి సమావేశం కానున్నట్లు చెప్పారు. సీఎం వెంట సీఎస్ శాంతికుమారి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఆర్థికశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర పట్టణాభివృద్ధి, పురపాలక వ్యవహారాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్‌సీ సి.మురళీధర్ ఢిల్లీ వచ్చారు.

# ఓటమి పాలైనా వారి అహంకారం తగ్గలేదు

- మొదటి పేజి తరువాయి

మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని ఇప్పటి వరకు 6 కోట్ల మంది వినియోగించుకున్నారని చెప్పారు. 3500 రోజులు పాలించిన వాళ్లు.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 35 రోజులు కూడా కాకుండానే అక్కసు వెళ్లగక్కి తమ ఓర్వలేనితనాన్ని బయటపెట్టుకున్నారని శ్రీధర్‌బాబు విమర్శించారు. ప్రజలకి ఇచ్చిన వాగ్దానాలను ఒకటి తర్వాత ఒకటి పూర్తి చేస్తూ వస్తున్నామన్నారు. ప్రజాపాలన ఎలా ఉంటుందో ప్రజలంతా కళ్లారా చూస్తూనే ఉన్నారని చెప్పారు. ప్రజా దర్బార్ పెడితే వేలాది మంది వచ్చి విజ్ఞప్తులు చేస్తున్నారని, బీఆర్‌ఎస్ పాలనలో ఒక్కసారైనా ప్రజలను కలిసారా...? వాళ్ల గోస విన్నారా? అని శ్రీధర్‌బాబు నిలదీశారు. గత రెండు ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, విభజన హామీల కోసం కేంద్రంపై పోరాడలేదని ఆయన విమర్శించారు. అధికారం పోయిందనే అక్కసు బీఆర్‌ఎస్ నేతల్లో కన్పిస్తోందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. గడీలా పాలన కాదు.. గల్లీ బిడ్డల పాలన కావాలనే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని చెప్పారు. ప్రమాణ స్వీకారం చేసిన రోజే రెండు పథకాలు అమలు చేశామన్నారు. ఒకే సారి రుణమాఫీ చేస్తామని చెప్పిన కేసీఆర్ ఐదేళ్లు చేశారని విమర్శించారు. బంగారు తెలంగాణ భ్రమలు కల్పించి రాష్ట్రాన్ని 6 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారని, పదేళ్లు దోచుకున్న 420లను గుర్తించే ప్రజలు ఎన్నికల్లో ఓడించారని సీతక్క పేర్కొన్నారు.

# కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి లైన్‌క్లియర్

- మొదటి పేజి తరువాయి

చేయాలని పేర్కొంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ గురువారం కొట్టివేసింది. తప్పులు ఉన్నాయని అభ్యర్థులు పేర్కొంటున్న వివాదాస్పద ప్రశ్నలపై ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో స్వతంత్ర నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఆ కమిటీ నిర్ణయం తర్వాత నియామక ప్రక్రియను పూర్తిచేయాలని సూచించింది. ఈ మొత్తం ప్రక్రియను నాలుగు వారాల్లో ముగించాలని రాష్ట్ర స్థాయి పోలీసు నియామక మండలికి ఆదేశాలను జారీచేసింది. పోలీసు కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి 2022 ఏప్రిల్‌లో నోటిఫికేషన్ జారీచేసిన నియామక మండలి.. అదే ఏడాది ఆగస్టు 30న తుది రాత పరీక్షను నిర్వహించింది. ఈ పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రంలో 13 ప్రశ్నల్లో తప్పులున్నాయని.. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలంటూ పలువురు అభ్యర్థులు ఆధారాలతో సహా బోర్డుకు విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారంపై బోర్డు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మేఘావత్ ఓంకార్, పలువురు అభ్యర్థులు వేర్వేరుగా హైకోర్టును ఆశ్రయించారు.
ఈ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి ధర్మాసనం.. నాలుగు ప్రశ్నలు తప్పుగా ఉన్నట్లు గుర్తిస్తూ.. నాలుగు మార్కులను కలపాలని ఆదేశించింది. ఈ తీర్పుపై పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు, పోస్టులకు ఎంపికైన ఇతర అభ్యర్థులు డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేశారు. ఈ అప్పీళ్లపై జస్టిస్ అభినందన్‌కుమార్ షావిలి, జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు ధర్మాసనం విచారణ చేపట్టింది. నియామక మండలి తరపున న్యాయవాది వాదనలను వినిపిస్తూ.. సాంకేతిక అంశాలకు అనువాదాలు అవసరం లేదని పేర్కొన్నారు. విషయ నిపుణులతో పకడ్బందీగా పేపర్ తయారు చేయించామని.. కానిస్టేబుల్ ఫలితాలు సైతం వెల్లడించినందున ఈ దశలో జోక్యం చేసుకోరాదని కోరారు. ప్రతివాదుల తరఫున రమేశ్ చిల్లా, ఎన్ఎస అర్జున్ కుమార్ వాదనలను వినించారు. అనువాదం తప్పుగా చేశారని.. దీనివల్ల తెలుగు మీడియం విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. వాదనలను నమోదు చేసుకున్న ధర్మాసనం.. ప్రశ్నల్లో తప్పొప్పులను విషయ నిపుణులు తేల్చాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో స్వతంత్ర నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి.. అభ్యర్థులు తప్పుగా ఉన్నాయని పేర్కొంటున్న ప్రశ్నల్లో అభ్యంతరాలపై నిర్ణయం తీసుకోవాలని తెలిపింది. సదరు కమిటీ నిర్ణయం మేరకు రిక్రూట్‌మెంట్‌లో తదుపరి ప్రక్రియను చేపట్టాలని సూచించింది. ఈ ప్రక్రియను 4 వారాల్లో పూర్తిచేయాలని స్పష్టం చేసింది.

# తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

## ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేసిన కడియం, పాడి కౌశిక్ రెడ్డి

## ఎమ్మెల్యేలుగా గెలవడంతో రాజీనామా చేసిన బీఆర్‌ఎస్ నేతలు

## 29వ తేదీన ఎన్నికలు... ఫిబ్రవరి 1న ఎన్నికల ఫలితాలు

తెలంగాణలో ఖాళీగా ఉన్న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల ఉప ఎన్నిక కోసం కేంద్ర ఎన్నికల సంఘం గురువారం షెడ్యూల్‌ను విడుదల చేసింది. బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డిలు శాసన సభ ఎన్నికల్లో గెలుపొందడంతో తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. దీంతో రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఉప ఎన్నికలకు షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ నెల 11వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనుంది. అదే రోజు నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుంది. 18వ తేదీన నామినేషన్ల గడువు ముగియనుంది. 19వ తేదీన నామినేషన్ల పరిశీలన, 22వ తేదీ వరకు నామినేషన్ల ఉప సంహరణకు గడువు ఇస్తారు. 29వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 1వ తేదీన ఫలితాలు వెల్లడిస్తారు. ఈ మేరకు ఎన్నికల కమిషన్ ప్రకటించింది.




# అవనిగడ్డలో రోడ్డెక్కిన డీఎస్సీ అభ్యర్థులు... ఉద్రిక్తత

- మొదటి పేజి తరువాయి

ఊరూరా తిరిగి, మన బిడ్డలు కోచింగ్ సెంటర్లలో వేలకు వేలు ఖర్చు పెట్టుకుంటున్నారు... నేను అధికారంలోకి వచ్చిన వెంటనే 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటిస్తానని చెప్పి, దాదాపు 5 లక్షల మంది నిరుద్యోగులను మోసం చేశాడు అంటూ డీఎస్సీ అభ్యర్థులు మండిపడ్డారు. విద్యార్థులు చదువుకోవడం వల్లే నిరుద్యోగుల శాతం పెరుగుతోందని విద్యాశాఖ మంత్రి అంటున్నాడని, ఆయన అలా అనడానికి సిగ్గుండాలి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీ అభ్యర్థులు రోడ్డుపై ఆందోళనకు దిగిన నేపథ్యంలో, పోలీసులు వారిని వాహనాల్లో ఎక్కించి అక్కడ్నించి తరలించేందుకు ప్రయత్నించారు. దాంతో అక్కడ ఉద్రిక్తత ఏర్పడింది. కాగా, డీఎస్సీ అభ్యర్థుల నిరసన ప్రదర్శనకు టీడీపీ నేతలు మద్దతు పలికారు.

# రాహుల్ గాంధీ రెండో విడత యాత్ర పేరు మారింది!

- మొదటి పేజి తరువాయి

యాత్రకు బయల్దేరనున్నారు. తొలుత ఈ యాత్రకు భారత్ న్యాయ్ యాత్ర అని నామకరణం చేశారు. అయితే, ఇప్పుడా యాత్ర పేరు మారింది. రాహుల్ చేపట్టే ఈ రెండో విడత యాత్రకు 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'గా పేరు మార్చారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ వెల్లడించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ భేటీలోనే రాహుల్ గాంధీ యాత్ర పేరు మార్పు నిర్ణయం తీసుకున్నారని జైరాం రమేశ్ తెలిపారు. 'భారత్ జోడో న్యాయ్' యాత్ర జనవరి 14న ప్రారంభమవుతుందని, మార్చి 30న ముగుస్తుందని వివరించారు. ఇందులో భాగంగా రాహుల్ గాంధీ 6,713 కిలోమీటర్లు యాత్ర చేస్తారు. 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' 66 రోజులు కొనసాగనుంది. 15 రాష్ట్రాల్లో 100 లోక్ సభ స్థానాల పరిధిలో ఈ యాత్ర జరగనుంది. మణిపూర్ రాజధాని ఇంఫాల్ నుంచి మొదలై మహారాష్ట్రలో ముగియనుంది. అయితే, 'భారత్ జోడో యాత్ర'కు భిన్నంగా, ఈసారి రాహుల్ ఎక్కువగా బస్సు ద్వారా యాత్ర చేస్తారని తెలుస్తోంది.

# వైఎస్సార్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశాం

వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల నేడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో షర్మిల కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దీనిపై ఆమె సోషల్ మీడియాలో స్పందించారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయడం గొప్ప సంతోషాన్నిస్తోందని తెలిపారు. "నా తండ్రి ఏ పార్టీకి చెందినవారో, నా తండ్రి ఏ పార్టీలో కొనసాగారో, నా తండ్రి ఏ పార్టీ కోసం అవిశ్రాంతంగా శ్రమించారో, నా తండ్రి ఏ పార్టీ కోసం తుదిశ్వాస వరకు పరితపించారో... ఇప్పుడు ఆ పార్టీలో వైఎస్సార్టీపీని విలీనం చేశాం. ఆయనకు ఈ పరిణామం అమితానందం కలుగజేస్తుందనడంలో సందేహంలేదు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత నా సొంతగూటికి తిరిగొచ్చిన ఆనందం కలుగుతోంది.
దేశంలోనే అతిపెద్ద లౌకికవాద పార్టీ కాంగ్రెస్. భారతదేశ బహుళత్వాన్ని, నిజమైన సంస్కృతిని నిలబెట్టే పార్టీ కాంగ్రెస్. దేశాన్ని పునాదుల నుంచి నిర్మించి, అన్ని వర్గాల వారికి అచంచల సేవలు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీలోకి తిరిగొచ్చాను. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలన్నది మా నాన్న కల. ఈ కలను సాకారం చేసేందుకు నా వంతు కృషి చేస్తాను.
వైఎస్సార్ కుమార్తెగా దేశ ప్రజల కోసం కాంగ్రెస్ సైనికురాలిగా పనిచేస్తాను. విచ్ఛిన్నకర శక్తులు విజృంభిస్తున్న ప్రస్తుత క్లిష్ట సమయంలో రాజ్యాంగ హక్కులను పరిరక్షించడంలో, ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టడంలో, ఐక్యతను, సోదరతత్వాన్ని కాపాడడంలో చిత్తశుద్ధితో పనిచేస్తాను.
ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం, దేశ ప్రజల కోసం నా సర్వశక్తులు ధారోస్తాను" అంటూ షర్మిల ఉద్వేగభరితంగా ట్వీట్ చేశారు.

# అద్దె బస్సుల సమ్మె లేదు.. వారంలో సమస్యలు పరిష్కరిస్తం

రేపటి నుంచి ప్రారంభం కావాల్సిన అద్దెబస్సుల యజమాన్యాల సమ్మెకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ బ్రేకులు వేశారు. ఇవాళ అద్దె బస్సుల యాజమాన్యం సంఘంతో బస్ భవన్ లో సజ్జనార్ జరిపిన చర్చలు సఫలమయ్యాయి. సజ్జనార్ మాట్లాడుతూ.. అద్దెబస్సుల యజమానుల సమస్యలను వారం రోజుల్లో పరిష్కరిస్తామని చెప్పారు. దీని కోసం ఒక కమిటీని వేస్తామని తెలిపారు. జనవరి 5 నుంచి యథావిధిగా అద్దెబస్సులు నడుస్తాయని, ఎలాంటి సమ్మె ఉండదని అన్నారు.సంక్రాంతికి కూడా ఫ్రీ బస్ సర్వీస్ ఉంటుందని సజ్జనార్ వెల్లడించారు. పండుగ కోసం స్పెషల్ బస్సులను తిప్పుతామని వెల్లడించారు. తెలంగాణలో ప్రస్తుతం 2700 అద్దెబస్సులు రన్ చేస్తున్నామని తెలిపారు. మహాలక్ష్మి స్కీంతో ప్రయాణికుల రద్దీ పెరిగిందని దీంతో బస్సులు పాడవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. తమ సమస్యలను పరిష్కరించకపోతే జనవరి 5 నుంచి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో సజ్జనార్ చర్చలతో సమ్మెకు బ్రేకులు పడటం విశేషం.

## పెన్షనర్ల డైరీ మరియు క్యాలెండర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ హనుమంత్ కె. జెండగే



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 04:యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం రోజున తెలంగాణ ఆల్ పెన్షనర్స్ మరియు రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్( టిఏపిఆర్ పిఏ) నూతన సంవత్సర,(2024) డైరీ మరియు క్యాలెండర్లను జిల్లా కలెక్టర్ హనుమంత్ కె. జెండగే ఆవిష్కరించారు.వారికి (టిఏపిఆర్ పిఏ)) సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు(రాష్ట్ర కమిటీ సభ్యులు)కదారు రమేష్ బాబు,బొమ్మకంటి బాలరాజు మరియు కార్యవర్గ సభ్యులు కలెక్టర్ కి ధన్యవాదాలు మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా శ్రీ జగన్మోహన్ ప్రసాద్ ( ఏ ఓ )కి మరియు మోహన్ కుమార్(ఏ టి ఓ )కి నూతన సంవత్సర డైరీ,క్యాలెండర్ ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం చదువుల తల్లి"" సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా డాక్టర్ లింగ అరుణ (సంఘం రాష్ట్ర సహాధ్యక్షురాలు)కు శాలువాతో సన్మానించారు.జిల్లా కార్యవర్గం దాసరి అంజయ్య,,పోలీ శంకర్ రెడ్డి,మాటూరి బాలేశ్వర్,డి.బాల్ నరసయ్య,,పోతుగంటి రాజయ్య,వి.యాదగిరి,జి.లక్ష్మీనారాయణ,వై.బుగ్గయ్య ,జె.సుబ్రహ్మణ్య శర్మ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల స్కీములను సద్వినియోగం చేసుకోవాలి...ఎంపిపి గంధమల్ల అశోక్





సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 04:ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో గురువారం రోజున ప్రజా పాలన కార్యక్రమానికి ఎంపీపీ గంధముల అశోక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ స్కీములను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలను కోరారు.ఈ ఆరు గ్యారెంటీ స్కీములు అర్హత గల ప్రతి లబ్ధిదారుడు దరఖాస్తు చేసుకోని లబ్ధి పొందాలని అన్నారు..ఈ కార్యక్రమం లో స్థానిక ఎంపీడీవో జ్ఞానప్రకాష్, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి,ఎంపీఓ సలీం మరియు అధికారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

## ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలి.

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ డిమాండ్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 04,ఆరు గ్యారంటీల పేరుతో నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తక్షణమే ఆరు గ్యారెంటీలని అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ నాయకులు కామ్రేడ్ ముసలి సతీష్ పిలుపునిచ్చారు.ప్రజా పాలన పేరుతో అధికారులు గ్రామాలలో ప్రజల నుండి దరఖాస్తు స్వీకరిస్తున్నారని స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి సమయం తీసుకోకుండా వెంటనే అమలు చేయాలని కోరుతున్నాం గతంలో కేసీఆర్ ప్రభుత్వం కూడా సమగ్ర సర్వే పేరుతో అనేక సమస్యలను సర్వేలు చేసి ఒక సమస్యను కూడా పరిష్కరించ లేదని ఈ ప్రభుత్వం కూడా వారి దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని లేనిచో ప్రజా ఆందోళన చేయవలసి వస్తుందని వారు అన్నారు ఎలాంటి తారతమ్య బాధలు లేకుండా ప్రజలందరికీ ప్రజా పథకాలు అందే విధంగా చూడాలని వారన్నారు. ఈ తొమ్మిదేళ్ల కాలంలో ఒక్క సమస్య కూడా పరిష్కారం కాకుండా ఇల్లు రేషన్ కార్డు భూమి లేకుండా అనేకమంది ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని ఈ ప్రభుత్వం అయినా ప్రజా పాలన పేరుతో తీసుకున్న ప్రతి దరఖాస్తు ని క్షుణ్ణంగా పరిశీలించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అలాగే ప్రతివారం ఇలా ప్రజా దర్బార్ పేరుతో ప్రజాపాలన నిర్వహించాలని వారు కోరారు. అలాగే తెలంగాణ ఉద్యమంలో కేసులో ఉన్న వాళ్లే కాకుండా పాల్గొన్న ప్రతి ఒక్కరు కూడా తెలంగాణ ఉద్యమ కారులుగా గుర్తించాలని ఆ ఆప్షన్ ని తెలంగాణ ఉద్యమకారులు ఉద్యమం పేరు అని పెడితే బాగుంటుందని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిరిగిరి నరేష్ కనితి భాను ప్రకాష్ బుర్ర సమ్మక్క అలవాల రమణ తులసి రాణి దుర్గమ్మ రాజమ్మ రమేష్ రాజు రవి కార్తీక్ సుబ్బులు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# పోలంపల్లి ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న.మెదక్. కలెక్టర్







(సి కె న్యూస్) చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవరి 04 :చేగుంట మండల్ పొలంపల్లి గ్రామంలో నేడు మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్శిషా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు వారు అభయస్తం కార్యక్రమం ప్రజలకు ఎంతగానో ఉపయోగకరం అభయం 6 గ్యారంటీలలో అర్హులైన ప్రతి ఒక్కరు వృద్ధాప్య పెన్షన్ మరియు ఒంటరి మహిళ బీడీ కార్మికురాలు వికలాంగులు ఇతర ఎవరికైనా పింఛన్ రానివారు ఈ అభయస్థం కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోగలరని చెప్పారు ఈ యొక్క కార్యక్రమం ప్రజలకు అందుబాటులో ఉన్నది కాబట్టి ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు. మీ గ్రామంలోనికి జిల్లా స్థాయి నుంచి మండల స్థాయి మరియు గ్రామస్థాయి అధికారులు ఉండడం చాలా సంతోషం అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ తాసిల్దార్, మండల స్పెషల్ ఆఫీసర్ , ప్రజా పాలన అధికారులు, గ్రామ సర్పంచ్, వెన్నెల నిర్మల సత్యం ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్, పంచాయతీ సెక్రెటరీ, సురేష్ అంగన్వాడి టీచర్ మమత ఏఎన్ఎం కిరణ్ కుమారి ఆశ వర్కర్ లక్ష్మి మహిళా మండల్ సంఘం అధ్యక్షురాలు సి సి శ్వేత వ్యవసాయ శాఖ అధికారి శోభ రాణి సీఏ రాజేశ్వరి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీకాంత్ .గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అట్టడుగు,బడుగు బలహీన వర్గాల వారికి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అందరం కృషిచేద్దాం.....





- భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కమార్ రెడ్డి

సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 04:అట్టడుగు,బడుగు బలహీన వర్గాల వారికి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అందరం కృషి చేద్దామని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కమార్ రెడ్డి అన్నారు.గురువారం నాడు భువనగిరి మున్సిపాలిటీలోని 9 వ వార్డు ఎల్.బి. నగర్ లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజల నుండి ప్రజాపాలన ఐదు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం క్రింద ఆరు గ్యారెంటీ పథకాలను చేరవేసే కార్యక్రమం గొప్పదని, ఈరోజు ప్రభుత్వమే మీదగ్గరకు వచ్చిందని, అధికారులు వచ్చారని,మీరు కోరిన పథకాలపై దరఖాస్తులు స్వీకరిస్తారని, దళారుల ప్రమేయం లేకుండా ఎలాంటి ఇబ్బందులు, సందేహాలు లేకుండా పారదర్శకంగా పథకాలను మీకందించడం జరుగుతుందని తెలిపారు.అట్టడుగు, బడుగు బలహీన వర్గాల వారి సంక్షేమం కోసం అభయ హస్థం ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి తొలి సంతకమే దీనిపై చేశారని, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి అందేలా అందరం కృషి చేద్దామని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళల ఇంటి ఖర్చుల కోసం 2500 రూపాయల ఆర్థిక సహాయం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ప్రతి ఏటా రైతు భరోసా క్రింద 15 వేలు, భూమి లేని నిరుపేదల రైతు కూలీలకు 12 వేలు, చేయూత క్రింద 4 వేల రూపాయల పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వబోతున్నదని, విద్యా వికాసం పథకం క్రింద విద్యార్థులకు త్వరలో అమలుజరుపుతున్నట్లు తెలిపారు. ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి సాహసోపేత నిర్ణయమని,అన్ని అమలవుతాయని అన్నారు. 6 వ తేదీ తర్వాత కూడా తహశీలుదారు,ఎంపిడిఓ కార్యాలయాలలో దరఖాస్తులు స్వీకరిస్తారని, ఎలాంటి భయాలు అవసరం లేదని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయ భాగస్వామ్యంతో ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తులు పొందేలా క్షేత్రస్థాయిలో కృషి చేయాలని తెలిపారు.మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు మాట్లాడుతూ... ప్రజాపాలన కార్యక్రమాలలో అందరం కలిసికట్టుగా పనిచేయడం జరుగుతుందని, బడుగు బలహీన వర్గాల వారికి పథకాలు అందేలా చూడాలని కోరారు.భువనగిరి మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్, రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్,భువనగిరి నియోజక వర్గ స్పెషల్ ఆఫీసర్,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగి రెడ్డి అభయ హస్తం క్రింద ఐదు గ్యారెంటీ పథకాలను దరఖాస్తులలో నింపే విధానంపై వివరించారు.మహాలక్ష్మి పథకం క్రింద ప్రతి నెలా 2500 ఆర్థిక సహాయం, 500 రూపాలకు గ్యాస్ సిలిండర్ దరఖాస్తు చేసుకోవడానికి గ్యాస్ కనెక్షన్ నెంబరు, సరఫరా చేస్తున్న కంపెనీ పేరు సంవత్సరానికి వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్ల సంఖ్య వ్రాసి ఎదురుగా టిక్ చేయాలని సూచించారు. రైతు భరోసా పథకం క్రింద రైతులకు ప్రతి ఏటా ఎకరానికి 15 వేల ఆర్థిక సహాయానికి రైతులు పట్టాదారు పాస్ పుస్తకం నెంబరు,సాగు చేస్తున్న భూమి వివరాలు, వ్యవసాయ కూలీలకు ఏటా 12 వేల రూపాయలు అందించేందుకు ఉపాధి హామీ కార్డు నెంబరు వివరాలు దరఖాస్తులో నింపాలని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద ఇళ్లు లేని అరులైన కుటుంబానికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం, అమరవీరులు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం కోసం సంబంధిత వివరాలు నమోదు చేయాలని అన్నారు.గృహ జ్యోతి పథకం క్రింద కుటుంబానికి ప్రతి నెలా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం నెలసరి విద్యుత్ వినియోగం, యూనిట్ల సంఖ్య, మోటర్ కనెక్షన్ నెంబరు, వివరాలు నమోదు చేయాలని తెలిపారు. చేయూత పథకం క్రింద నెలకు 4 వేల రూపాయల పెన్షన్ కోసం వృద్ధాప్య, గీతకార్మికులు, డయాలసిస్ బాధితులు, బీడీ కార్మికులు జీవన భృతి, ఒంటరి మహిళల జీవన భృతి, వితంతు, చేనేత కార్మికులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులు, పైలేరియా బాధితులు,బీడీటేకేదార్ జీవన భృతి కోసం ఆయా బాక్సులలో ఎదురుగా టిక్ చేయాలని, దివ్యాంగులు 6 వేల రూపాయల పెన్షన్ పొందేందుకు సదరన్ సర్టిఫికెట్ నెంబరు నమోదు చేయాలని, ప్రస్తుతం పెన్షన్ పొందుతున్న వారు దరఖాస్తు చేయనవసరం లేదని తెలిపారు.తొలుత మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి ప్రజాపాలన కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని తెలియచేసే ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు.కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమాద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, 9 వ వార్డు కౌన్సిలర్ సుమ వెంకటేశ్వర్లు,కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.




## అయోధ్య రాముల వారి అక్షంతలు వితరణ





శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 4: (సి కె న్యూస్)షాద్ నగర్ నియోజకవర్గం లోని రెండో వార్డ్ ఆఫీసర్ కాలనీ లో గురువారం రోజు అయోధ్య రాములవారి అక్షతలు ఇంటింటికి పంచుతున్న కాలనీవాసులు

## మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారికి వినతి పత్రం



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 04:జిల్లాలో ఉన్నటువంటి ఏరియా హాస్పిటల్ లో మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించాలని జిల్లా వైద్యాధికారి సూపర్డెంట్ చిన్న నాయక్ కి సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జిల్లాలో ఏరియా ఏరియా హాస్పిటల్ లో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని,గర్భిణులకు ఎప్పటికప్పుడు హెల్త్ చెకప్ క్యాంపులు పెట్టాలని,రోగులకు స్కానింగ్ సంబంధించినటువంటి అత్యాధునిక పరికరాలు ఏర్పాటు చేయాలని,కాల పరిమితి అయిపోయి బెడ్లను మార్చి కొత్త బెడ్లు ఏర్పాటు చేయాలని,నాణ్యత కలిగిన మెడిసిన్ అందించాలని,24/7 డాక్టర్లు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు.. అదే విధంగా ప్రభుత్వాలు మారిన గతంలో ఇచ్చిన కిట్లు గతంలో ఇచ్చిన స్కీములు ఇచ్చుకుంటూ మరికొన్ని కొత్త స్కీములు పెట్టాలని,అలాగే ఆహారం మంచినీరు ఫ్రెష్ గా అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు.

# ప్రజల వద్దకే ప్రజా పాలన యువజన నాయకుడు సంతోష్

**సి కే న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవరి 04 :** ఈరోజు చేగుంట మండల్ బోనాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో భాగంగా బోనాల గ్రామం చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సంతోష్ యాదవ్ మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజల వద్దకే పరిపాలన అందించే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6.గ్యారంటీలను ప్రతి ఒక్కరు అర్హులైన వారు ఈ ఆర్గారంటీలను దరఖాస్తు కు గడువు దగ్గర పడుటంతో ప్రజలు త్వరగా అప్లై చేసుకోవాలని వారి కోరారు ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ గూర్చి రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలందరికీ అందించేందుకు గ్రామ సభలను నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ అంగన్వాడీ టీచర్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పుల్లు రమేష్ ఉపాధ్యక్షుడు బంజ సంతోష్ కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు ఈరోజు ప్రజాపాలనలో భాగంగా బోనాల గ్రామంలో చేగుంట మండల యువజన నాయకులు సంతోష్ యాదవ్ బోనాల అధ్యక్షులు పులు రమేష్ ఉపాధ్యక్షులు బంజ సంతోష్ గారు ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ గూర్చి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలందరికీ అందించేందుకు గ్రామ సభలను నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ అంగన్వాడీ టీచర్లు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు





## పెద్దింటి సూర్య నారాయణ మూర్తి కి ఎమ్ ఏస్ ఎమ్ ఈ రాష్ట్ర వైస్ చైర్మన్ పదవి.



**సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మున్నీర్.** సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం లోని విశ్వ హరి హర పీఠం నిర్వాహకులు ప్రముఖ పంచాంగ కర్త పెద్దింటి సూర్య నారాయణ మూర్తి కి కేంద్ర ప్రభుత్వ లఘు చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖ (ఎమ్ ఎస్ ఎమ్ ఈ) తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియమిస్తూ గురువారం హైదరాబాద్ లో ఉత్తర్వులు అందుకోవడం జరిగింది.

ఎమ్ ఎస్ ఎమ్ ఈ నేషనల్ వైస్ చైర్మన్ సిహెచ్ .ప్రసాదరెడ్డి,తెలంగాణ రాష్ట్ర చైర్మన్ బీ.వేణుగోపాల్ చేతుల మీదుగా ఉత్తర్వులు అందుకోవడం జరిగింది.

కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ ఎమ్ ఎస్ ఎమ్ ఈ ప్రోమోషనల్ కౌన్సిల్ లో తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ గా పెద్దింటి సూర్య నారాయణ మూర్తి కి కేంద్ర ప్రభుత్వ నామినేటెడ్ పదవి లభించడంతో పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

## ఐలు ప్యాకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ

- నూతన చట్టాలపై ప్రభుత్వం పునరాలోచించాలి...
- బార్ ప్రెసిడెంట్ నాగారం అంజయ్య
- ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 04:** నూతన చట్టాలు క్షేత్రస్థాయిలోఎలాంటి అభిప్రాయాలు సేకరించకుండా బిల్ పాస్ చేయడం జరిగిందని వాటిపై పునరాలోచించి కింది స్థాయిలో చర్చ జరపి పరిపుష్టం చేయాలని భువనగిరి బార్ అధ్యక్షుడు నాగారం అంజయ్య,ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ కోరారు.ముందుగా ఐలు ప్యాకెట్ క్యాలెండర్ ను అవిష్కరించడం జరిగింది.అనంతరం భువనగిరి బార్ అధ్యక్షుడు నాగారం అంజయ్య,ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...జిల్లాలోని అన్ని కోర్టు లకు నూతన భవనాలు నిర్మించి ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని వారు అన్నారు.ఉద్యోగులకు న్యాయవాదులకు ప్యాకెట్ క్యాలెండర్ ఎంతో ఉపయోగపడుతుందని వారు అన్నారు..ఈ కార్యక్రమంలో వారాల నర్సిరెడ్డి సూదగాని రవికుమార్ ఎన్ విద్యాసాగర్ జి లింగయ్య బొడ్డు కిషన్ ఎండి నిహాల్ ఆకుల మల్లేష్ ఐలయ్య,మహేందర్, ప్రమోద్, నరహరి, వీరస్వామి,కే.మల్లేశం, నాగేంద్రమ్మ,శ్రీకాంత్,ఎం చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## పెన్షనర్ల క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరించిన ఆలేరు ఎస్ టి ఓ ఇంచార్జ్ ఎం.డి.ఖదీర్...




**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 04:** ఆలేరు ఎస్ టి ఓ కార్యాలయం ముందు గురువారం రోజున తెలంగాణ ఆల్ పెన్షనర్స్ మరియు రిటైర్డ్ పర్సన్స్ (టిఏపి ఆర్ పిఏ) వారి

నూతన సంవత్సర,(2024) డైరీ మరియు క్యాలెండర్లను ఆలేరు ఇంచార్జ్ సబ్ ట్రెజరీ ఆఫీసర్ ఎం.డి.ఖదీర్ ఆవిష్కరించారు.వారికి (టిఏపి ఆర్ పిఏ) సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ( రాష్ట్ర కమిటీ సభ్యులు),బొమ్మకంటి బాలరాజు మరియు కార్యవర్గ సభ్యులు ఖదీర్ కు ధన్యవాదాలు మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.. అదే విధంగా ఎస్ టి ఓ కార్యాలయ సిబ్బందికి నూతన సంవత్సర డైరీ,క్యాలెండర్ ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పోతుగంటి రాజయ్య,వి.యాదగిరి.,జి.లక్ష్మీనారాయణ,వై.బుగ్గయ్య, జె.సుబ్రహ్మణ్య శర్మ,కే.సత్తయ్య,వి.ఆనందం,క్రిస్టఫర్,కార్యాలయ సిబ్బంది సర్వేస్,గురునాథ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీ పథకాల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం లో ఎమ్మెల్యే మట్ట రాగమయి.




**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** స్థానిక మున్సిపల్ లోని 15 వ వార్డ్ అంబేద్కర్ నగర్ లో గురువారం " ప్రజా పాలన " అభయ హస్తం గ్యారంటీ పథకాల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాజమయి పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ సుజాత , అర్ డి ఓ , మున్సిపల్ చైర్మన్ కోసం పూడి మహేష్,సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి ,ప్రభుత్వ అధికారులు, పట్టణ కౌన్సిలర్స్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, వార్డ్ ప్రజలు, మహిళా లు పాల్గొన్నారు.

## నిరంకుశ పాలన అంతమై ప్రజా పాలన వచ్చిన సందర్భంగా చేపట్టినటువంటి పాదయాత్రకు స్వాగతం పలికిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



**సి కె న్యూస్ చౌటుప్పల్ మండలం ప్రతినిధి (శ్రీనివాస్ )జనవరి 4:** 60సంవత్సరాల నుండి కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నిరంకుశ కుటుంబ పాలన అంతమై ప్రజా పాలన వచ్చిన సందర్భంగా ఓయూ ఆర్ట్స్ కాలేజీ నుండి చెరువుగట్టు టెంపుల్ వరకు నోముల శేషు యాదవ్ చేపట్టినటువంటి పాదయాత్ర చౌటుప్పల్ కి చేరుకోవడంతో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు వారికి స్వాగతం పలికి శాలువ కప్పి శుభాకాంక్షలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దగోని రమేష్ గౌడ్ ,వలిగొండ నరసింహ, శ్యాంసుందర్,తండా ఉపేంద్ర,సందీప్,సతీష్, ఊదరి యాదయ్య, ఊదరి శ్రీనివాస్, రవి,చరణ్, పోతగాని శివ, డాకోజు అజయ్, తదితరులు పాల్గొన్నారు..

## కేటీఆర్ పై ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఫైర్...

**సికే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 04:** కేటీఆర్ కు ప్రజలు బుద్ధి చెప్పి ఇంట్లో కూర్చోపెట్టిన ఇంకా మరలేదని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.కాంగ్రెస్ పార్టీవి 420 హామీలు అని మాట్లాడిన మాటలు వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు మండిపడ్డారు....

## పార్టీలకు అతీతంగా అర్హులైన మహిళలకు పథకాలను అందజేస్తాం....

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య




**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 04:** పార్టీలకు అతీతంగా అర్హులైన మహిళలకు పథకాలను అందజేస్తామని ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్,బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం ఆలేరు మండలం షారాజీపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలనలో భాగంగా ముఖ్యఅతిథిగా బీర్ల ఐలయ్య హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను అర్హులైన మహిళలకు తప్పకుండా అందే విధంగా అమలు చేస్తామన్నారు. నాపై నమ్మకంతో శారాజీపేట ప్రజలు ఓటు వేసి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తా అని ఆయన గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా కృషి చేస్తామని అన్నారు.అంతకుముందు మహిళా అధ్యక్షురాలు దూడల అనిత, గ్రామ సర్పంచ్ బండ పద్మ మరియు మహిళలు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్యను శాలువాతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో శారాజీపేట మహిళా అధ్యక్షురాలు దూడల అనితా, గ్రామ సర్పంచ్ బండ పద్మ పర్వతాలు, వి బి కే లు సత్య, లలిత, భాగ్య, ఎంపీటీసీ బత్తుల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తుల పై ప్రజలు అపోహాలు వీడాలి.....


**ఆలేరు మున్సిపల్ కమిషనర్ చక్రపాణి**

**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 04**

ప్రజాపాలన దరఖాస్తుల విషయంపై ప్రజలు అపోహాలు విడాలని ఆలేరు మున్సిపల్ కమిషనర్ చక్రపాణి అన్నారు.గురువారం ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ..ఆరు గ్యారంటీల దరఖాస్తుల విషయంలో దరఖాస్తు ఫారం కలర్ అయినా బ్లాక్ అండ్ వైట్ అయినా చెల్లుబాటు అవుతుందని అన్నారు.దరఖాస్తు ఫారం తో పాటు రేషన్ కార్డులో ఉన్న కుటుంబ యజమాని పై దరఖాస్తు ఫిల్ చేసి కుటుంబ యజమాని ఆధార్ కార్డు, రేషన్ కార్డు అప్లికేషన్ ఫారంతో జత చేయవలెనని ఆయన విజ్ఞప్తి చేశారు.కుటుంబ సభ్యుల వివరాల కాలంలో కుటుంబ పేరు,యజమానికి సంబంధం, పుట్టిన తేదీ,ఆధార్ కార్డు



నెంబరు నింపవలెనని ఆయన దరఖాస్తుదారులకు కోరారు. ఎవరికి డబ్బులు ఇవ్వకుండా ఉచితంగా దరఖాస్తులు తీసుకొని నింపి వార్డులో జరిగే ప్రజా పాలన కార్యక్రమంలో ఇవ్వవలెనని అన్నారు.



K. SHANKARAIAH M.L.A.
84 - Shadnagar Constituency, Ranga Reddy Dist. Telangana State.
Endt. No: ... Min (Rev.,H, I & PR) Dated: ... /2024
H.No. 18-53.. G.H.R. Colony, Pargi ... SHADNAGAR - 509... Mobile : 984821...
Lr No: Shadnagar-MLA/2023/Industrial Park/24, Date:31.12.2023
To The Principle Secretary (Rev) Please examine and necessary action.
To
The Hon'ble Revenue Minister
Telangana State
Hyderabad
Sir,
Sub: Shadnagar Constituency - Kothur Mandal - Siddapur Village - Acquisition of lands Govt/Assigned Sy.Nos.252 (122-00), 278 (66-29Gts) and 361 (Ac. 14-05Gts) acquired for development of industrial park - irregularities made during acquisition necessary action Requested - Regd.
Ref: Representation of Several ryots of Siddapur Village dt :
Kind attention is invited to the subject cited, it is to state that the Govt/Assigned lands were acquired land bearing Sy. Nos.252, 278 and 361 total extend Ac.330-34 Gts of Siddapur Village for establishment of industrial parks etc., by the TSIIC, Hyderabad. Out of the above land to an area of 140 Acres assigned land and the remaining area is Government Land. In the course of enquiry so many irregularities were made and pointed out by the ryots i.e., assignees/encroachers of the village. They have also requested to conduct detail enquiry, and settle the grievances of the poor ryots.
Besides this, I submit that Land Acquisition Officer (L.A.O) and Revenue Divisional Officer (R.D.O) Shadnagar under rule o of the Telangana State land acquisition rules 2017, the negotiations committee formed and settled the market value of the land under acquisition. An amount of Rs.10,00,000/- (Rupees Ten Lakhs) per acre towards compensation as lumpsum is fixed, and claimed the total compensation in respect of lands Sy. Nos.252(Ac. 108-29Gts), 278 (Ac.29-27Gts) and* 361 (Ac. 102-00Gts) total area of Ac.240-16Gts. After payment of compensation to the assignees /encroachers, the possession of the land has been taken by the RI Kothur while conducting Panchunama on the spot on 31-07-2021. The same is kept under the custody of General Manager TSIIC.
Moreover, the villagers have also represented stating that the compensation has been made to bogus, persons who assignees/encroachers. The some of assignees/encroachers were also not received any compensation and still some land are in their possession till todate. Originally assignees are only 143 acres whereas compensation were paid to an area of Ac.240-16Gts including encroachers.
Contd..2..

**సి కే న్యూస్ :** షాద్నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో అసైన్ భూములకు సంబంధించి గతంలో జరిగిన అవకతవకలను గురించి షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి పూర్తిస్థాయిలో విచారణ జరపాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని కోరడం జరిగింది, మంత్రిగారు వెంటనే రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ గారికి ఆదేశాలను జారీ చేస్తూ ఉన్నత స్థాయి ప్రభుత్వ అధికారితో విచారణ జరిపించాలని ఆదేశాలను జారీ చేయడం జరిగింది సిద్ధాపూర్ అసైన్ భూములలో ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా ప్రజలకు న్యాయం జరిగేటట్టుగా విచారణ జరిపిస్తానని మంత్రిగారు హామీ ఇవ్వడం జరిగింది

## హెచ్ఆర్సీ రైట్ టు ఇన్ఫర్మేషన్ ట్రస్టు ఎన్జీవో సంస్థ ఏర్పాటు చేసిన 10 రూపాయల భోజన కేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

**సీకే న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)జనవరి 4:** చౌటుప్పల పట్టణ కేంద్రంలోని బస్ స్టాప్ ఆవరణలో హెచ్ఆర్సీ రైట్ టు ఇన్ఫర్మేషన్ ట్రస్టు ఎన్జీవో సంస్థ ఏర్పాటు చేసిన 10 రూపాయల భోజన కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు గురువారం ప్రారంభించారు.దినదిన అభివృద్ధి చెందుతూ ప్రజల్లో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న హెచ్ఆర్సీ రైట్ టు ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ ఎన్జీవో సంస్థ ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తూ ప్రజల ఆదరణ పొందుతున్నది. చిన్నపిల్లలకు గుండె ఆపరేషన్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ మరియు స్టీల్ ప్లేట్లు గ్లాసులు మధ్యాహ్న భోజనం కోసం ఆకలితో ఉన్న వారి కోసం హ్యాపీ మీల్స్ మరియు లేట్ మీల్స్ కార్యక్రమాన్నినిర్వహిస్తుంది.అంతేగాకుండా బేటి బచావో బేటి పడావో మరియు బాలల హక్కుల పై అవగాహన సదస్సులో విమర్శిస్తూ తన వంతు సమాజ మార్పు కోసం కృషిచేస్తుంది .హెచ్ఆర్సీ రైట్ టు ఇన్ఫర్మేషన్ ట్రస్ట్. బాల కార్మికుల నిర్మూలన కోసం మరియు చైల్డ్ బెగ్గర్ నిర్మూలన కోసం ఎన్నో అవగాహన సదస్సులో ఏర్పాటు చేయడమే కాకుండా బాధిత పిల్లలను గుర్తించి వారిని సేఫ్ హెూమ్ కి పంపించడం మరియు విద్యాబోధన చర్చించడం ఈ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు గురువారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో గల ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో



హెచ్ఆర్సీ రైట్ టు ఇన్ఫర్మేషన్ తన కార్యక్రమాలను విస్తీర్ణ చేస్తూ 10 రూపాయల భోజనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ట్రస్ట్ చైర్మన్ బొలోజు శ్యాం కుమార్ మాట్లాడుతూ ఆకలితో ఉన్న ప్రతి ఒక్కరికి అన్నం పెట్టడం తన అదృష్టం అని ఈ అవకాశం ఇచ్చిన దాతలకు మరియు దేవునికి ఎంతో గానం రుణపడి ఉంటానని తెలియజేశారు. అంతేకాకుండా భవిష్యత్తులో యువత అభ్యుదయం కోసం ఉచిత కంప్యూటర్ శిక్షణ మరియు టైలరింగ్ ఏర్పాటు చేయబోతున్నామని ఈ అవకాశాన్ని యువత ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొడిగె అరుణ బాలకృష్ణ, నాయకులు మొగుదాల రమేష్, మలిగ మల్లేష్,బసవయ, చెరుకు లింగస్వామి, ఎరుకల సాయి కుమార్, కరీం, పూస్కూరి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రింట్ మీడియా జర్నలిస్టుల బలోపేతానికి కృషి జరగాలి...

**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 04:** ప్రింట్ మీడియా జర్నలిస్టుల బలోపేతానికి కృషి జరగాలని, ఆలేరు ప్రింట్ మీడియా జర్నలిస్టులు మహమ్మద్ ఖుర్షిత్ పాషా,యేలుగల కుమారస్వామి అన్నారు.ఆలేరు ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ సమావేశం

ప్రెస్ క్లబ్ నిర్మాణ కమిటీ అధ్యక్షులు కుర్షిత్ పాషా అధ్యక్షతన గురువారం రహదారి బంగ్లా అతిథి గృహంలో నిర్వహించారు.విలేఖరుల సమస్యల పై వివిధ అంశాలను చర్చించి పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ సమావేశంలో పలు పత్రికల విలేఖరులు శ్యామల సిద్ధులు,



కొరుటూరు ఉపేందర్, కుల సిద్ధులు,చి%శీ%తకింది వెంకటేష్, సిరిగిరి స్వామి,దూడల సాగర్, జహంగీర్,శంకర్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే.. ప్రజా పాలన

- తుఫాన్ పేటలో ప్రజా పాలన ప్రారంభం
- ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి




**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)జనవరి 4:**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6గ్యారంటీల హామీలు నెరవేర్చడమే లక్ష్యంగా ప్రజల వద్దకే అధికారులు వచ్చి దరఖాస్తులు స్వీకరించడానికే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభించారని ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పట్టిన ప్రజా పాలన కార్యక్రమం చౌటుప్పల్ మండలం తుఫాన్ పేట గ్రామంలో గురువారం ఆయన ప్రారంభించారు. ప్రజల నుంచి గ్యారెంటీ పథకాలకు సంబంధించిన దరఖాస్తును స్వీకరించారు. ఈ సందర్భంగా తాడూరి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకే అభయ హస్తం 6గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదవారికి వైద్యం కోసం రూ.10లక్షల రూపాయలను ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చేసిందన్నారు. అదేవిధంగా రూ.500లకు గ్యాస్, మహాలక్ష్మి పథకం 18-55సంవత్సరాల లోపు వారికి రూ.2500, రైతు భరోసా రూ.15వేల, ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలం ఉంటే ఇందిరమ్మ ఇండ్లు కట్టించడం, ప్రతీ ఇంటికి 200యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అభయహస్తం గ్యారంటీలు అమలవుతాయని స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యం తిరిగి తీసుకురావడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెంచల శ్రీనివాస్, గంథం ఆంజనేయులు, పరిధం శేఖర్, బాతరాజు నర్సింహ, మంటిపల్లి రాజు, గంథం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# "పాయం" కి ఘనస్వాగతం పలికిన జింకలగూడెం మైనారిటీ సోదరులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 04,**
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారెంటీల కు సంబంధించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేడు బూర్గంపహాడ్- అంజనాపురం విచ్చేసిన సందర్భంగా... మార్గం మధ్యలో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుని శాలువతో సత్కరించి పూలజల్లులతో ఘనస్వాగతం పలికిన
బట్టా విజయ్ గాంధీ- జింకలగూడెం ఆర్మీ సభ్యులు షేక్ షరీఫ్ మరియు కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారెంటీ పథకాలు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 04,**మణుగూరు మండలంలోని పగిడేరు, శాంతినగర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారభించిన పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం వారు ప్రజా పాలన గురించి మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం, రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇల్లు పథకం, గృహ జ్యోతి పథకం, చేయూత పథకం వివరాలను గ్రామస్తులకు వివరించారు ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ విషయము లో అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని పథకాలు అందుతాయాని ప్రజలకి ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఆరు పథకాలు వచ్చే విధంగా కార్యాచరణ రూపొందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర మంత్రులకు ప్రత్యేక ధన్యవాదలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని అదునుగా తీసుకొని అధికారులు కానీ ఇతరులు కానీ డబ్బు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి జూపల్లి





**సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీలు**

**వారం పదిరోజుల్లో అన్ని గ్రామాల్లో సమస్యల పై సూక్ష్మ స్థాయి పరిశీలన**

**అందుకు జిల్లా కలెక్టర్ బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించిన మంత్రి జూపల్లి**

**అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాలలో నేటికీ అందని మిషన్ భగీరథ నీళ్లు**

**జనవరి 31 లోగా గ్యాస్ కనెక్షన్ లేని కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్ ఇచ్చే విధంగా చర్యలు**

**కలెక్టర్ కార్యాలయంలో పలు సమస్యలపై మంత్రితో చర్చించిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ,ఎంపీలు**

**రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:**నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం ఎమ్మెల్సీలు, కూచుకుల్ల దామోదర్ రెడ్డి, గోరటి వెంకన్న, పార్లమెంట్ సభ్యులు రాములు, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి, జడ్పీ చైర్మన్ శాంత కుమారి, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ నాగర్ కర్నూల్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు ఎంతో మంది ప్రాణ త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అమరవీరులు, ప్రజల ఆకాంక్షలు, అభీష్టం మేరకు స్వచ్ఛమైన, పారదర్శకమైన, అవినీతి రహిత
ప్రజాపాలన చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇందుకు అనుగుణంగా అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజలు హర్షించే విధంగా కృషి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు పోరాటం చేసి ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేసి విద్యార్థులు, ఉద్యోగులు సకల జనులు పోరాటం చేసినందుకు అప్పటి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని ఆయన మాట్లాడుతూ అన్నారు. కానీ అమరవీరుల ఆకాంక్ష, ప్రజల అభీష్టం మేరకు గత ప్రభుత్వం పరిపాలన చేయలేదని ప్రజలు ఆగ్రహించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఆయన తెలిపారు. అందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమరవీరుల ఆకాంక్షలు నెరవేరే విధంగా ప్రజల అభీష్టం మేరకు ప్రజాపాలన కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇందుకు ఆయా శాఖల అధికారులు వారి సిబ్బంది పారదర్శకంగా అవినీతి రహితంగా ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ప్రజలకు స్వచ్ఛమైన, పారదర్శక పాలన అందించేందుకు అధికార యంత్రాంగం ప్రజాప్రతినిధులు కంకణబద్ధులు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధిలో నాగర్ కర్నూల్ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలిపి , నూతన ఒరవడికి నాంది పలుకుదామని దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆయా శాఖల వారీగా మంత్రి సమీక్ష నిర్వహించారు. అందులో అతి ప్రధానమైన మిషన్ భగీరథ, ఇరిగేషన్, పౌర సరఫరాలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, రోడ్లు భవనాలు, విద్యుత్, గిరిజన, సాంఘిక సంక్షేమ శాఖల పై సమీక్ష నిర్వహించారు. మొదటగా మిషన్ భగీరథ పై సమీక్ష నిర్వహిస్తూ వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎక్కడ తాగు నీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. దాదాపు 41వేల కోట్ల నిధులతో గత ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం చేపట్టిందని, కానీ సరైన ప్రణాళిక లేక పర్యవేక్షణ సరిగ్గా లేక మిషన్ భగీరథ పథకం లోపభూయిష్టంగా తయారైందన్నారు. ఇప్పటికీ చాలా గ్రామాల్లో ఇళ్ళకు మిషన్ భగీరథ నీరు అందటం లేదన్నారు. తమ నియోజకవర్గంలోని చాలా ఆవాసాలకు మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి, వంశీకృష్ణ, ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తెచ్చారు. దీనిపై మంత్రి అధికారులను వివరణ కోరగా. సమగ్ర సమాచారం, వివరణ రాకపోవడంపై మంత్రి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం పదిరోజుల్లో అన్ని గ్రామాల్లో సూక్ష్మ స్థాయిలో పరిశీలన చేసి సమస్యల పై నివేదిక సమర్పించాలనీ అందుకు జిల్లా కలెక్టర్ బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్య ఎక్కడ ఉందో కనుగొని పరిష్కరించాలని, సూక్ష్మ స్థాయిలో పరిశీలన చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.
మిషన్ భగీరథ ఏజెన్సీలకు బిల్లులు గుడ్డిగా చెల్లించవద్దని, ఆవాసాలకు ఎంత తాగునీరు సరఫరా అయ్యింది అనే నివేదిక పై స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు గ్రామ మహిళా సమాఖ్య సంతకాలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని, మహిళల సంతకం లేకుండా బిల్లులను జనరేట్ చేయడానికి వీల్లేదని ఆయన స్పష్టం చేశారు.అనంతరం ఇరిగేషన్ పై సమీక్షిస్తూ పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎంత నిధులు ఖర్చు చేశారు, ఇంకా ఎంత పని మిగులు ఉందని అధికారులను ప్రశ్నించారు. ఇప్పటి వరకు 30-40 శాతం పని పూర్తి కాలేదని, అసలు ప్రధాన కాలువల పని అలాగే పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఇరిగేషన్ పై పూర్తి వివరాలు సిద్ధం చేసి నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. పౌర సరఫరాల శాఖ సమీక్షిస్తూ ఇప్పటి వరకు ఎంత వరి ఏ ఏ మిల్లులకు ఇచ్చాము, ఎఫ్.సి. ఐ కి తిరిగి ధాన్యం ఎంత ఇవ్వడం జరిగింది, ఇంకా పెండింగ్ ఎంత ఉందో మండలం వారీగా నివేదిక సిద్ధం చేసి ఇవ్వాల్సిందిగా మంత్రి జూపల్లి ఆదేశించారు. ఇచ్చిన వరికి ధాన్యం ఇవ్వకుండా ఉన్న మిల్లుల పై ఆర్ అండ్ ఆర్ యాక్టు కింద రికవరీ పెట్టాలని మంత్రి ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.500 గ్యాస్ పంపిణీ పథకం అమలు కోసం కసరత్తు ముమ్మరం చేసిందని, దీనికి సంబంధించి గ్యాస్ కనెక్షన్లపై పూర్తి వివరాలను సేకరించాలన్నారు. ఎంతమందికి గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి? కొత్తగా ఇంకా ఎన్ని కనెక్షన్లు ఇవాల్సి ఉందో? సమగ్ర సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. జనవరి 31 లోగా గ్యాస్ కనెక్షన్ లేని కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.
త్వరలోనే దీనిపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహిస్తామని, అప్పటిలోగా నివేదికను సిద్ధం చేయాలని చెప్పారు. పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య శాఖ, గిరిజన, సాంఘిక సంక్షేమ శాఖల పై సైతం సమీక్ష నిర్వహించి త్వరలోనే ఒక్కో శాఖ వారీగా సమీక్ష నిర్వహిస్తామని అందువల్ల శాఖకు సంబంధించిన పూర్తి నివేదికలు వారం రోజులు ముందుగానే ఆయా శాసన సభ్యులకు, తనకు అందజేయాలని అదేశించారు.

**ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ వంశీ కృష్ణ మాట్లాడుతూ**

అచ్చంపేట నియోజకవర్గంలోనీ చాలా గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు రావడం లేదని అందువల్ల బోర్లు వేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని మంత్రిని కోరారు. ఇరిగేషన్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గానికి సాగు నీటికి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద నార్లపూరు నుండి నీరు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులను సూచించారు. అదేవిధంగా ఇంజనీరింగ్ శాఖకు సంబంధించి ఎస్. డి.ఎఫ్. కింద చేసిన పనులు నాణ్యత లేవన్నారు. క్వాలిటీ కంట్రోల్ ధృవీకరణ, ఇంజనీరింగ్ అధికారుల పరిశీలన లేకుండా బిల్లులు చెల్లించవద్దని అధికారులను ఆదేశించారు. అచ్చంపేట లో వంద కడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడం జరిగిందని కానీ అందులో తగిన సిబ్బంది, వైద్య యూనిట్లు లేవని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 168 మంది వైద్య సిబ్బంది ఉండాలని అందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసి వైద్య శాఖకు పంపించాలని తెలియజేశారు. ఐ.సి.యు. వెంటిలేటర్ లేకుండా ఎలా పనిచేస్తాయని ప్రశ్నించారు. డయాలసిస్, సెంట్రల్ ఆక్సిజన్ యూనిట్లు అవసరం ఉన్నట్లు ప్రతిపాదనలు పంపించాలని వైద్య అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో పాల్గొన్న కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సైతం అచ్చంపేట శాసన సభ్యులు లేవనెత్తిన అంశాలనే సమీక్షలో లేవనెత్తారు. మిషన్ భగీరథ, వైద్యం, ఇంజనీరింగ్ పై అధికారులకు ప్రశ్నలు సంధించారు. ఇప్పటివరకు చేపట్టిన పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

**ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పి. రాములు మాట్లాడుతూ**

పౌర సరఫరాల శాఖ పై ఒక రోజు పూర్తి సమీక్ష చేయాల్సిన అవసరం ఉందని మంత్రి దృష్టికి తెచ్చారు. రఘుపతి పేట కల్వకుర్తి మధ్య ఉన్న రామగిరి వంతెన పనులు ఆగిపోయాయని దానిని పూర్తి చేస్తే ప్రజల రాకపోకలకు చాలా సౌకర్యవంతంగా ఉంటుందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి రామగిరి వంతెన పనులు వెంటనే తిరిగి ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుచుకుళ్ల దామోదర్ రెడ్డి, నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్, జడ్పి చైర్మన్ శాంత కుమారి, ఎస్పీ వైభవ్ గైక్వాడ్, లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సీతారామ రావు, జడ్పి వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, జడ్పీటిసి లు, ఎంపిపి లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంఠ భరితంగా నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు.

- ఖమ్మం, భద్రాచలం జట్ల గెలుపు
- చివరి బంతి వరకు తేలని ఫలితం
- ఇరుజట్ల అభిమానుల కోలాహలం

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 04,**భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న 28వ నెహ్రూ కప్ తాళ్లూరి భారతీదేవి స్మారక అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్లో గురువారం జరిగిన పోటీల్లో ఖమ్మం జట్టు, చందు లెవెన్ భద్రాచలం జట్లు గెలుపొందాయి.
ఉదయం జరిగిన మ్యాచ్ చేజింగ్ లెవెన్ (పాల్వంచ), మాస్టర్స్ లెవెన్ (ఖమ్మం) జట్లు మధ్య జరిగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఖమ్మం జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. మాస్టర్స్ జట్టులోని టీవీఎస్ నారాయణ తేజ 8 ఫోర్ ల సాయంతో 40 బంతుల్లో 62 పరుగులు, విశాల్ యాదవ్ 5 ఫోర్ల సాయంతో 34 బంతుల్లో 39 పరుగులు చేశారు. 175 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన చేజింగ్ లెవెన్ పాల్వంచ జట్టు 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసి ఓటమి పాలయ్యారు. ఈ జట్టులోని ప్రణయ్ 39 బంతుల్లో మూడు సిక్సు 7 ఫోర్ల సాయంతో 61 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్ లో మంచి ప్రతిభ కనబరిచిన విశాల్ యాదవ్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును భద్రాచలం పట్టణ కూరగాయల వ్యాపారి పసుపులేటి రామకృష్ణ అందజేశారు.
మధ్యాహ్నం కుంట స్పోర్ట్స్ క్లబ్ (చతీస్ ఘడ్), చందు లెవెన్ భద్రాచలం జట్ల మధ్య హెూరాహెూరీ పోరు జరిగింది . మ్యాచ్ ఆద్యంతంనువ్వా నేనా అన్నట్లు సాగింది. గ్రౌండ్ లోని నలదిక్కులా ఇరుజట్ల అభిమానుల కేరింతల మధ్య, బాణాసంచా మోతలతో ఫైనల్ మ్యాచ్ ను తలపించే విధంగా జరిగింది. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన చందు లెవెన్ భద్రాచలం జట్టు నిర్ణీత 18 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి148 పరుగులు




సాధించారు. ఈ జట్టు లోని సన్నీ రెండు సిక్సులు 8 ఫోర్ ల సాయంతో 27 బంతుల్లో 56 పరుగులు, ఫ్రైఇజ్ 25 బంతుల్లో 27 పరుగులు చేశారు. చివరకు చందులెవెన్ భద్రాచలం జట్టు ఒక్క పరుగు తేడాతో గెలిచింది. భద్రాచలం జట్టు ఆటగాడు సన్నీకి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, ప్రధాన కార్యదర్శి మడిపల్లి నాగార్జున, కోశాధికారి కుంచాల సదానందం, ఆర్గనైజింగ్ సెక్రటరీ గుమ్మలూరి శ్రీనివాస్, గౌరవ సలహాదారులు న్యాయవాది పామరాజు తిరుమలరావు, ఎస్ కే పాషా, చందు,సీతారామరాజు, సుంకర శేషుబాబు, సత్తిపండు, గోపి, లల్లు, భద్రాద్రి కప్ ఫౌండర్ ఎం ఎస్ కే మోహన్ రావు, వైన్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు బాచినేని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన గ్రామ సభలలో రేషన్ కార్డు దరఖాస్తులు స్వీకరించాలి...

- రేషన్ కార్డులు లేని అర్హులైన వారి కి కూడా ఆరు గ్యారెంటీలను వర్తింప చేయాలి.
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు విజ్ఞప్తి..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 04,**రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభలలో కొత్త రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకున్న వారి నుండి దరఖాస్తులు స్వీకరించాలని, రేషన్ కార్డులు లేని అర్హులకు కూడా ఆరు గ్యారెంటీల ను వర్తింపచేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. భద్రాచలం పట్టణంలో ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మితో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల కాలంలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదని, వందలాదిమంది రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ప్రభుత్వం ఇవ్వలేదని అన్నారు. ప్రజా పాలన గ్రామ సభలలో ప్రభుత్వం ఇచ్చిన దరఖాస్తులు రేషన్ కార్డు జిరాక్స్ కాపీ లేదా నంబరు అడగడం వల్ల రేషన్ కార్డు లేని అర్హులు ఏమి రాయాలో తెలియ నటువంటి పరిస్థితులలో ఉన్నారని అన్నారు. రేషన్ కార్డు లేని అర్హులకు 6 గ్యారంటీల పథకాలు అమలు అవుతాయో లేదో అని ప్రజలు ఆవేదన చెందుతున్నారని అందుకోసం ఈ గ్రామ సభలోనే రేషన్ కార్డు కోసం దరఖాస్తులు స్వీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసుతో రెండు లక్షల ఎల్ఓసి మంజూరు

ఎల్ఓసిని బాధితుని కుమారుడు కి అందజేసిన జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) జనవరి 4:**చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన రొడ్డ అంజయ్య గుండె సంబంధిత వ్యాధితో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంటున్నారు. ఇట్టి విషయం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సమాచారం ఇవ్వగానే వెంటనే వైద్య ఖర్చుల నిమిత్తం 2 లక్షల రూపాయల ఎల్ఓసి ని మంజూరు చేశారు. ఇట్టి ఎల్ఓసిని జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా బాధితుని కుమారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోయ అంబేద్కర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుర్విరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషితోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది

- మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి
- జవహర్ నగర్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి గారు నియమితులైన తర్వాత తొలిసారిగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ నకు విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు . ఈ సందర్భంగా హరి వర్ధన్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో గత 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అవిశ్రాంతంగా కృషిచేసి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసే విధంగా కృషి చేశారని, వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, ఇదే స్ఫూర్తితో త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికలలో మన గౌరవ ముఖ్యమంత్రి, టిపిసిసి అధ్యక్షులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గాన్ని తిరిగి గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, శ్రీమతి సోనియా గాంధీ కి కానుకగా ఇద్దామని,పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తున్న 6 గ్యారంటీలను అర్హులందరికీ అందేలా కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలను కోరారు. హరి వర్ధన్ రెడ్డి కి ఘనస్వాగతం పలికిన వారిలో శామీర్ పేట మండల,జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మైనార్టీల సంక్షేమానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తా

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**సికె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:**మైనార్టీల సంక్షేమానికి తన వంతుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఉప్పల్ నియోజకవర్గ మైనార్టీ ఇంచార్జ్ బద్రుద్దీన్ ఆధ్వర్యంలో మల్లాపూర్ స్వాగత్ కన్వెన్షన్ లో జరిగిన సన్మాన కార్యక్రమంలో మైనార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారిని భారీ గజమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన గెలుపుకు కృషిచేసిన మైనార్టీలను కడుపులో పెట్టుకొని చూసుకుంటానని వారి సంక్షేమానికి సాయాశక్తిగా కృషి చేస్తారని హామీ ఇచ్చారు తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి పనిచేస్తానని ఉప్పల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసమే తను ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు.తనను భారీ మెజార్టీతో గెలిపించిన మైనార్టీ సోదరులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## అపోలో ట్యూబ్స్ కంపెనీ విడుదల చేసే ఆసిడ్ వల్ల నష్టపోతున రైతులు తమను ప్రభుత్వం,అధికారులు ఆదుకోవాలని విన్నపం




**సీ కే న్యూస్ చేగుంట రిపోటర్ కొండి శ్రీనివాస్ జనవరి 04**
మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం గ్రామంలో అపోలో ట్యూబ్స్ కంపెనీ వల్ల వచ్చే యాసిడ్ తో పంటలు పండడం లేయదు అని దీని వాళ్ళ మేము నష్టం పాతున్నాము అని , గత పది సంవత్సరాల నుండి ప్రభుత్వ అధికారులకు కలెక్టర్, కు తాసిల్దార్ ,విన్నవించిన ఎవరు తమకు న్యాయం చేయలేదని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని, మాకు న్యాయం చేయకపోతే, మాకు చావే దిక్కు అంటున్న రైతులు, ఇప్పటికైనా అధికారులు, ఈ కంపెనీ వల్ల వచ్చే యాసిడ్ వల్ల , పంటలు పండడం లేదు,మనుషులు నీళ్ల తాగితే రోగాలు రావడం జరుగుతుంది కాబట్టి అట్టి కంపెనీ పైన కలెక్టర్, పొల్యూషన్ అధికారులు, తాసిల్దార్ తగు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని రైతులు కోరారు,రైతు బాధితులు జింక పెంటయ్య, చిప్ప నరసింహులు, చాకలి భలేష్ పాల్గొన్నారు

## పదేళ్ళు రాష్ట్రాన్ని ధ్వంసం చేసి,దోచిన బి ఆర్ ఎస్ 420లే

- కాంగ్రెస్ ప్రభుత్వంపై పుస్తకాలు విడుదల చేస్తున్నారు విడ్డూరంగా
- 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని దద్దమ్మ ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం
- జవహర్ నగర్ లో ప్రజాపాలన కార్యక్రమ పరిశీలనలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీల అమలే లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమం జరుగుతున్న తీరుతెన్నులను పరిశీలించడానికి బిమేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి జవహర్ నగర్ లో ఈరోజు కార్పొరేషన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి 3,9,10,11,12,15,16,17,20,22,27 వ డివిజన్ లలో పర్యటించి అధికారులతో మాట్లాడి అర్హులందరికీ 6 గ్యారంటీలను అమలు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా తనను కలిసిన మీడియా మిత్రులతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని పదేళ్లు భయంకరంగా దోచుకుని, దాచుకున్న 420 లే నేడు నెలరోజులు కూడా నిండని కాంగ్రెస్ ప్రభుత్వం పై పుస్తకాలు విడుదల చేస్తున్నారు పదేళ్ళలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా మంజూరు చేయని దద్దమ్మ ప్రభుత్వం బి ఆర్ ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్ళ పేరుతో ప్రజలను వంచించింది బి ఆర్ ఎస్ ప్రభుత్వం కాదా?

వంచనకు గురైన ప్రజలు బి ఆర్ ఎస్ నాయకులకు కర్రు కాల్చి వాత పెట్టినా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు 6 గ్యారంటీల ద్వారా వంచనకు గురైన పేదలకు న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది తెలియజేశారు ఈ కార్యక్రమంలో కూతాడి రవి, గద్వాల్ శంకర్, దయాకర్ చారి, మహిళా కార్యకర్త అనంతలక్ష్మి, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## డయాలసిస్ రోగిని గాంధీ దవాఖానలో చేర్చిన యన్ జీ వో శ్రీనివాస్..



**సీకే న్యూస్ రిపోర్టర్ : విజయ్, జనవరి,4:**ఖమ్మం జిల్లా ఏన్కూర్ ,,రేపల్లె వాడ,, గ్రామ నివాసి కాప్రేడ్ బీ, సంజీవ రావు సుమారు 26 నెలలుగా జిల్లా ప్రధాన ఆసుపత్రిలో డయాలిసిస్ వైద్యం పొందుతూ అనేక సమస్యలు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నా సంగతీ విధితమే..మెరుగైన వైద్యం కోసం జిల్లా వైద్యాధికారి సలహా చూచన మేరకే హైదరాబాద్ గాంధీ దవాఖానలో %చీ+టా% ,,మా రత్నమ్మ స్వచ్ఛంద సేవా సొసైటీ,, నిర్వాహకులు ఇశ్నపల్లి శ్రీనివాస్ ఆరోగ్య శ్రీ పతకంపై ఈ రోజు చేర్చడం జరిగింది..ఇటువంటి పేదలకూ అనేకమంది నీరు పేదలకు గిరీ పుత్రులకు మతి స్థిమితం లేని పిచ్చి వారికి సేవలు అందిస్తూ ప్రాణాలు నిలిపేందుకు నేనూ సైతం అంటూ ముందుకు సాగుతున్న శ్రీనివాస్ కీ మా సహాయ సహకారాలు ఉంటాయి అంటూ గాంధీ దవాఖా వైద్యులు భరోసా అందించారు, ఈ కార్యక్రమంలో నాగేశ్వర రావు, చలపతి,%చీ+టా% శ్రీనివాస్ తదిరులు పాల్గోని శ్రీనివాస్ కీ కృతజ్ఞతలు తెలిపారు....

## ఆశ్రమ పాఠశాల రాష్ట్రస్థాయి బాల బాలికల, క్రీడా పోటీలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 04,**కిన్నెరసాని క్రీడా పాఠశాల ప్రాంగణంలో గిరిజన ఆశ్రమ పాఠశాలల రాష్ట్రస్థాయి బాల బాలికల, క్రీడా పోటీలు అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్, జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి భద్రాచలం ప్రతీక్ జైన్, క్రీడలను ప్రారంభించినారు. కిన్నెరసాని సర్పంచి, ఎంపీటీసీ. సభ్యురాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటగా ఆరు జోన్ల నుండి విద్యార్థినీ విద్యార్థులు క్రీడలలో పాల్గొన్నారు. ప్రారంభమైన క్రీడలు 1). వాలీబాల్,2). కబడ్డీ,3). ఖో ఖో,4). ఆర్చరీ,5). అథ్లెటిక్స్. ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు పీ. మణెమ్మ, ఏ సి ఎం ఓ. టి. రమణయ్య, జి సి డి ఓ. పీ. అలివేలు మంగతాయారు, ఏఎస్ఓ. బొల్లి గోపాలరావు, ఏ ఎస్ ఓ లు. వెంకటనారాయణ, నాగేశ్వరరావు, రాంబాబు, నెహ్రూ, ఏటీడీవోలు. చంద్రమోహన్, జహీరుద్దీన్, నరసింహారావు, రూపా దేవి, ప్రధానోపాధ్యాయులు. చందు, బుచ్చి రాములు, బద్రు, నామ, నాగమణి, వీరమ్మ, శారదా, భద్రమ్మ, సామ్రాజ్యం, చంద్రకళ మరియు సంక్షేమ అధికారులు పవన్, రాంబాబు, కబీర్, ద్వారక మొదలగు వారు పాల్గొన్నారు.

## కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో అసైన్ భూములకు సంబంధించి గతంలో జరిగిన అవకతవకలకు సంబంధించి పూర్తిస్థాయి విచారణకు ఆదేశించిన

రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ నవీన్ మిట్టల్



**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 4:(సి కే న్యూస్ )**షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో అసైన్ భూములకు సంబంధించి గతంలో జరిగిన అవకతవకలను గురించి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కోరడం జరిగింది, మంత్రి వెంటనే రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ కి ఆదేశాలను జారీ చేస్తూ ఉన్నత స్థాయి ప్రభుత్వ అధికారితో విచారణ జరిపించాలని ఆదేశాలను జారీ చేయడం జరిగింది సిద్దాపూర్ అసైన్ భూములలో ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా ప్రజలకు న్యాయం జరిగేటట్టుగా విచారణ జరిపిస్తానని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది.

# కుక్కడంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సామెల్



సీకే న్యూస్ రిపోర్టర్ : మద్దిరాల మండలం కుక్కడం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా పాలన అభయహస్తం" గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్. ఈ కార్యక్రమంలో పీడీ కిరణ్, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్,ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర /వెంకన్న,ఎమ్మార్వో అమిన్ సింగ్,ముక్కల అవిలమల్లు యాదవ్, తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే :పెద్ది



నెక్కొండ సీకే న్యూస్ రిపోర్టర్ :నెక్కొండ మండలంలోని వాగ్యనాయక్ తండా గ్రామం నందు జరిగిన నెక్కొండ మండల జెడ్పిటిసి లావుడ్య సరోజన-హరికిషన్ నాయక్ సోదరుని కుమారుడు "స్వామి నాయక్, చౌహన్ భూమిక" ల వివాహ వేడుకకు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించరు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసిలు, సర్పంచ్ లు, క్లస్టర్ భాద్యులు, పార్టీ ముఖ్య నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలను జయప్రదం చేయండి

- సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఈనెల 6,7 తేదీలలో జరిగే కబడ్డీ పోటీలను జయప్రదం చేయండి
- సేవాలాల్ సేన పాలకుర్తి మండల అధ్యక్షుడు కునుసోతు ప్రవీణ్ నాయక్



సీకే న్యూస్ రిపోర్టర్ :విద్యార్థి యువకులు మానసికంగా శారీరకంగా ధృఢంగా ఉండాలనే లక్ష్యంతో, క్రీడాకారుల్లో వారి యొక్క ప్రతిభను వెలికి తీయడానికి శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేస్తున్న పాలకుర్తి నియోజకవర్గం స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని సేవాలాల్ సేన పాలకుర్తి మండల అధ్యక్షుడు ప్రవీణ్ విలేకరుల సమావేశంలో చెప్పారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఈనెల 6,7న వావిలాల గ్రామం నారబోయిన గూడెంలో రెండు రోజులపాటు మధ్యాహ్న భోజన వసతితో కూడిన పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ పోటీలలో పాలకుర్తి నియోజకవర్గం స్థాయి పురుష విద్యార్థి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. క్రీడాకారులు క్రీడాభిమానులు ఈ రెండు రోజులపాటు జరిగే పోటీలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోటీలలో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతిగా 8016/-, రెండవ బహుమతిగా 6016/-, మూడవ బహుమతిగా 4016/-, నాలుగవ బహుమతిగా 2016/- దాతలకు సహకారంతో ఇవ్వనున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా పోటీల నిర్వాహకులు మూడవత గణేష్, మాలోతు సురేష్ బాబు, దిలీప్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ చేరుకున్న నోముల శేషు యాదవ్ పాదయాత్ర



చౌటుప్పల్ . సీకే న్యూస్ రిపోర్టర్ :తెలంగాణలో నిరంకుశ పాలన అంతమై ప్రజా పాలన వచ్చిన సందర్భంగా నోముల శేషు యాదవ్ చేపట్టినటువంటి పాదయాత్ర యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ గురువారం చేరుకుంది. మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ,కాంగ్రెస్ నాయకులు పాదయాత్రకు ఆహ్వానం పలికి వారిని ఘనంగా సన్మానించి పాద యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. 60,సంవత్సరాల నుండి కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నిరంకుశ కుటుంబ పాలన అంతమై ప్రజా పాలన వచ్చిన సందర్భంగా ఓయూ ఆర్ట్స్ కాలేజీ నుండి చెరువుగట్టు టెంపుల్ వరకు నోముల శేషు యాదవ్ చేపట్టినటువంటి పాదయాత్ర చౌటుప్పల్ కి చేరుకోవడంతో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు వారికి స్వాగతం పలికి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దగొని రమేష్ గౌడ్, వలిగొండ నరసింహ, శ్యాంసుందర్ , నరసింహ, తండా ఉపేంద్ర, సందీప్, సతీష్, ఊదరి యాదయ్య, ఊదరి శ్రీనివాస్, రవి, పోతగాని శివ, డాకోజు అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి




సీకే న్యూస్ రిపోర్టర్ : దుగ్గొండి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజాపాలన ఆభయస్తం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు .అంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరికీ పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందించే ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ, ఇచ్చిన హామీలన్నింటిని పూర్తి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## సెంట్రల్ టెలికాం అడ్వైజరీ బోర్డు మెంబర్ గా రమణ గొని శంకర్ నియామకం

ఘనంగా సన్మానించిన కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు

చౌటుప్పల్ సీకే న్యూస్ రిపోర్టర్ :భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ సెంట్రల్ టెలికాం అడ్వైజరి బోర్డు మెంబర్ గా నియమితులు కావడం సంతోషదాయకమని 11 వ వార్డు కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా గురువారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో పోలోజు శ్రీధర్ బాబా ఆధ్వర్యంలో రమణ గోలి శంకర్ కి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కమిటీ సభ్యులు గోశిక పురుషోత్తం, చేనేత సెల్ జిల్లా కన్వీనర్ వనం ధనుంజయ,బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు బడుగు కృష్ణ,బూతు అధ్యక్షులు గోశిక భావనఋషి, నాయకులు గోశిక మురళి, బుడ్డా సురేష్,అమృతం దశరథ, గోశిక నరహరి, వనం హరికృష్ణ, ఏ మధు, ఊదరి రంగయ్య, తదితరులు పాల్గొన్నారు



## మల్లవరం లో ప్రజా పాలన కార్యక్రమం





సీకే న్యూస్ రిపోర్టర్ : విజయ్, జనవరి,4: కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం గురువారం మల్లవరం గ్రామంలో రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కొండపల్లి శ్రీదేవి ముఖ్యమంత్రి ప్రసంగాన్ని చదివి తదుపరి గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరు గ్యారెంటీ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొండపల్లి శ్రీదేవి, సర్పంచ్ దుగ్గిదేవర సామ్రాజ్యం, ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు, ఎంపీటీసీ కటికి భారతమ్మ, గ్రామ సెక్రెటరీ సురేష్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు కృష్ణారావు, దుగ్గిదేవర రవీంద్ర, దుగ్గిదేవర కృష్ణయ్య, తోట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బి. ఆర్. యస్ పార్టీ నాయకులు శనక్కాయల నరసింహ భౌతిక గాయాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులు హార్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



సీకే న్యూస్ రిపోర్టర్ : విజయ్, జనవరి,4 :తల్లాడ మండలం నరసింహారావు పేట గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ నాయకులు శనక్కాయల నరసింహ అనారోగ్యంతో గత కొంతకాలంగా బాధపడుతూ ఈరోజు చనిపోయారు. విషయం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు విచ్చేసి భౌతిక గాయాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులు అర్పించారు. వారి కుమారులు బి. ఆర్. యస్ పార్టీ నాయకులు సత్యనారాయణ, శ్రీనివాసరావు కి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ కార్యక్రమం లో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు,కొమ్మినేని. శ్రీనివాసరావు, సుంకర. వెంకట అప్పయ్య,దొడ్డ చిన్న శ్రీను,మారెళ్ళ దేవేందర్,నాగయ్య,నున్న చిన్న తిరుమల్ రావు, తదితరులు పాల్గొన్నారు



# యాశిక అందాల దాడి తట్టుకోగలమా

**హైదరాబాద్ పెన్ పవర్:** బుల్లితెర –వెండి తెర నటి యాషిక ఆనంద్ సుపరిచితమే. అమ్మడు రెండు చోట్లా దున్నేస్తుంది. సినిమాలు సినిమాలే...సీరియల్స్ సీరియల్సే అంటూ రెండు చేతులా సంపాదనే. ప్రస్తుతం అమ్మడి ఖాతాలో చాలా సినిమాలున్నాయి. అలాగని సోషల్ మీడియాని లైట్ తీసుకోలేదు. ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫోటోలతో యువతని ఆకర్షిస్తునే ఉంది. ఇన్ స్టా వేదికగా గ్లామర్ పరంగా తనదైన ముద్ర ఎప్పుడో వేసింది.

ఇప్పటికీ వేస్తూనే ఉంది. యాషిక నుంచి ఎలాంటి ఫోటో లీకైనా! లక్షల్లో వ్యూస్ రావాల్సిందే. ఆ రేంజ్ లో ఒంపుసొంపులతో అదరగొడుతుంది. తాజాగా మరో టెం...గ్ ఫోటోతో నెట్టింట్లోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా తెలుపు వర్ణం డిజైన్ లో సెగలు పుట్టించే ఫోటోతో కుర్రాళ్లని కవ్వించేస్తుంది. అమ్మడి చబ్బీ ఫోజుకి అంతా ఫిదా అవతున్నారు. యశిక ముస్తాబైన విధానం.. నెక్ పై పూసల దండ..చేతికి ఎంపిక చేసుకున్న గాజులు అమ్మడిని మరింత అందంగా తీర్చిదిద్దాయి.

ప్రస్తుతం ఈ ఫోటో అంతార్జాలంలో వైరల్ గా మారింది. యశిక బ్యూటీకి యువత ఫిదా అవుతుంది. అమ్మడికి కోలీవుడ్ నుంచే వీరాభిమానులున్నారకుంటే

పొరబడినట్లే..అంతకు మించిన ఫాలోయింగ్ టాలీవుడ్ లోనూ ఉంది. బ్యూటీ %--%నోటా%--% సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. కానీ ఆ సినిమా ఆశించిన ఫలితాన్ని సాధించలేదు. ఆ తర్వాత ఇక్కడ అవకాశాలు రాలేదు.

ప్రస్తుతం కోలీవుడ్ లో ఫుల్ బిజీగా ఉంది. ఏడేళ్ల కెరీర్ లో ఏన్నడు లేనంత బిజీగా సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం ఆరు సినిమాలు సెట్స్ లో ఉన్నాయి. కొత్త ప్రాజెక్ట్ లు లైన్ లోకి తెస్తోంది. ఛాన్స్ ఇస్తే మళ్లీ టాలీవుడ్ లో కి కంబ్యాక్ అవ్వాలని ప్రయత్నాలు చేస్తుంది. కానీ ఆ ఛాన్స్ మాత్రం రావడం లేదు.



సాంప్రదాయ చీరలో మాళవిక చూడముచ్చటగా ఉంది

# చిట్టి గౌనులో సుహానా హొయలు



**హైదరాబాద్ పెన్ పవర్:** జోయా అక్తర్ 'ది ఆర్చీస్' నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగుకి రెడీ అవుతున్న సంగతి తెలిసిందే. సమయం దగ్గర పడుతున్న కొద్దీ ఇందులో నటించిన నటవారసులు సుహానాఖాన్–ఖుషీ కపూర్–అగస్త్య నందా తదితరులు ప్రమోషన్స్ అదరగొడుతున్నారు. ఇప్పటికే సుహానా ఖాన్ వరుస ఫోటోషూట్లు అంతర్జాలాన్ని హీటెక్కిస్తున్నాయి. ఖాన్ డాటర్ ఇంటర్వ్యూల్లో ఎంతో తెలివిగా మాట్లాడుతోంది. ఆలియా భట్ లాంటి ఇమేజ్ ఉన్న స్టార్ ని పొగిడేసి మీడియా అటెన్షన్ ని తనవైపునకు తిప్పేసుకుంది. రకరకాల కారణాలతో ది ఆర్చీస్ కి ప్రమోషన్ తగ్గకుండా చేయడంలో సుహానా పెద్ద సక్సెసైంది.

ఇంతలోనే ఇప్పుడు సుహానా కొత్త ఫోటోషూట్ హాట్ టాపిక్ గా మారింది. డార్క్ నేవీ బ్లూ మిడ్డీలో సుహానా అమాంతం హీట్ పెంచేసింది. చిట్టి గౌనులో సుహానా థై సొగసుల ఎలివేషన్ యువతరంలో చర్చగా మారింది. ది ఆర్చీస్ లో తన పాత్ర ప్రవర్తనకు తగ్గట్టుగానే, విభిన్నమైన టీనేజ్ టెంప్టేషన్ దుస్తులను ఫోటోషూట్ల కోసం సుహానా ఎంపిక చేసుకుంటోంది. గ్లామర్ ఎలివేషన్ కి ఆస్కారం ఉన్న అల్ట్రా మోడ్రన్ ఔట్ ఫిట్ లోను సుహానా ఎంతో సౌకర్యంగా కనిపిస్తోంది. ఇప్పటికే తండ్రికి తగ్గ తనయగా గ్లామ్ అండ్ గ్లిజ్ ప్రపంచంలో నెమ్మదిగా ఎలా దూసుకెళ్లాలో నేర్చేసుకుంటోంది. ప్రస్తుతం సుహానా మిడీ లుక్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. జోయా అక్తర్ చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్న సుహానా ఖాన్, వేదంగ్ రైనా, ఖుషీ కపూర్, అగస్త్య నందా, డాట్, యువరాజ్ మెండా, మిహిర్ అహుజా ఇటీవల ప్రమోషన్స్ కోసం ఎటువంటి అవకాశాన్ని విడిచిపెట్టడం లేదు. ఈ యువతరం నటీనటులు సోషల్ మీడియాల్లో ఎంతో యాక్టివ్ గా ప్రమోషన్స్ సాగిస్తున్నారు. టీవీ చానెళ్ల లైవ్ లు, న్యూస్ పేపర్ల ఇంటర్వ్యూలకు అనుకూలంగా ఉన్నారు. ఇక ది ఆర్చీస్ తోనే సుహానా ఖాన్, వేదాంత్ గాయకులుగా అరంగేట్రం చేయడం చర్చనీయాంశంగా మారింది.

**అతడితో ప్రేమలో పడిందా?**

ది ఆర్చీస్ నెట్ ఫ్లిక్స్ సిరీస్ లో నటిస్తున్న క్రమంలో కోస్టార్ అగస్త్య నందాతో ఖాన్ డాటర్ సుహానా ఖాన్ ఎంతో సన్నిహితంగా మెలగడం రకరకాల చర్చలకు తావిచ్చింది. అగస్త్య–సుహానా జంట ప్రేమించుకుంటున్నారని ఇద్దరూ ఒకరిని విడిచి ఒకరు ఉండలేకపోతున్నారని, ఈ ఇద్దరి ప్రేమాయణం ఇంట్లో కూడా తెలుసు, కాబట్టి వారికి కూడా ఇష్టమేనని కూడా ప్రచారం సాగింది. అయితే ఈ జంట ఇతర జంటల్లానే తమ ప్రేమాయణాన్ని అంగీకరించలేదు. అలాగని తిరస్కరంచనూ లేదు.



నేహా మాలిక్: ఆమె ఆకర్షణతో హృదయాలను మండించడం